# ఫలించని ప్రణయం

రచన :
శ్రీ. కె. రాజేశ్వర్.

చల్లని పిల్లగాలులు, తీయని సినిమా గీతాలు, యువక హృదయాలను, రంజింపజేస్తున్నవి. బీచిలో అక్కడక్కడ కొందరు కూర్చుండి ఏయో సంభాషించుకొనుచున్నారు. వారికి సుదూరంలో ఒక యువతీ యువకుల జంట ప్రకృతి శోభను పరికిస్తు ఏదో నూతన జగత్తులో విహరిస్తున్నారు.

అంతలోనే ఆ యువతి తేరుకొని 'రాజా' అని ఆ యువకున్ని పిలిచింది. ఆ పిలుపునకు అతడు తేరుకొని 'ఏం' సరూ అన్నాడు.

ఆ...అని ఏదో చెప్పబోయి మాట తెగలక అలాగే ఆగిపోయింది.

రాజా చెప్పు సరు...ఆగిపోయావేం. ఈరోజుఎందుకో ఆదోలాగా వున్నావు. ఏదో విషయం నీ మనస్సులో పెట్టుకొని మథనపడటానికంటె ఒకరితో చెప్పుకొంటె కొంచెం బరువు తగ్గుతుంది. అందులో నేను నీకు కావలసినవాడిని. మనలో మనకు రహస్యాలు వుండకూడదు. మనమిద్దరము కాబోయే దంపతులము కూడ చెప్పు సరూ అన్నాడు.

ఒకసారి ధీర్ఘంగా నిట్టూర్చి చెప్పుతాను రాజా మనలోమనకు రహస్యాలు ఏమి లేవు. పరిహాస్య విషయమైన మీతో చెప్పకపోతే ఇంక ఎవరితో చెప్పుతాను. మన ఎడబాటుకు ఇది ఆకరు కలయిక రాజా. మన కాలేజి సెలవులు ఇచ్చారు. ఈ సెలవులు ఇంత తొందరగా ఎందుకు వచ్చాయా అని అనుకుంటున్నాను.

ఐనా ఇక్కడె కొన్నిరోజులు ఉందామనుకొన్నాను. కాని మీరు మీ వూరికే రేపే వెళ్తానంటున్నారు. కాని రాజా మన ఎడబాటు శాశ్వత ఎడబాటేనేమోనని తలంపుకు రాగానే నాకు భయంవేస్తున్నది. మన పెళ్ళికి పెద్దలు అంగీకరిస్తారో లేదో అని భయంగా నున్నది రాజా మీరు లేని ఈ నా జీవితం, అడవికాసిన వెన్నెల, దరిగానరాని ఎడారి బాట, అని బాధాపూరితమైన కంఠంతో అంది సరోజా. ఎప్పుడో ఏదో జరుగుతుందని భ్రమపడ్తే ఎలా సరూ, మన పెద్దలు ఒప్పుకోక ఏంచేస్తారు. మనం తప్పు ఏంచేస్తాం ప్రపంచములో ప్రతి మానవుడు ఆచరించే పవిత్రమైన పరిణయమునే కోరుచున్నాము సరూ నిజంగా హృదయంపై చెయ్యి పెట్టి చెప్పుచున్నా.

నీవులేని ఈ ప్రపంచమె నాకు శూన్యం. నా జీవిత నౌకకు చుక్కానివి. నీవేం భయపడనవసరంలేదు. మా నాన్నతో చెప్పి మన పెళ్ళి తప్పక చప్పిస్తాను. మా నాన్న నవనీత హృదయుడు సరూ, అన్నాడు రాజా. అప్పుడే బాలభానుని సంధ్య రేఖలు క్రమక్రమంగా సన్నగిల్లినవి. లోకం చీకటి ముసుగును కప్పుకొంటున్నది. బీచీలో జనసంచారం తగ్గుచున్నది.

ఇక వెళ్దామ సరూ, అని లేచినిలబడ్డాడు రాజా. అతన్నిఅనుసరించింది సరోజా, వాలుగేటు దాటి కారులో కూర్చుండి బయలుదేరారు.

* * *

కారు సరోజా ఇంటిముందు ఆగగానే సరోజ డోరు తెరుచుకొని క్రిందికి దిగింది. ...సరూ నేను రేపు మా వూరికి వెళ్తున్నాను ప్రొద్దున స్టేషనుకు తప్పక వస్తావుకదూ? అన్నాడు. రాజా

* * *

సరోజా చిరియో అని టా...టా... చెప్పిలోపలికి వెళ్లింది. రాజారావు పాతికసంవత్సరాల యువకుడు. భావనపూరి జమీందారు, రామరావుగారి అబ్బాయి రామరావుగారికి మంచి పలుకుబడివుంది.

రాజకీయాలలో కూడ ప్రముఖ స్థానముంది. రాజారావు బి. యస్. సి. ఫైనల్ విధ్యార్థి, సరోజా-రాజారావు సహ విద్యార్థిని.

రాజారావు సరోజల విచిత్ర కలయికనే సన్నిహిత ప్రేమాను రాగాలుగా మారింది.

ఒకనాడు సరోజా కాలేజినుండి పరాధ్యానంగా ఏయో ఆలోచించుచు వస్తుంది రాజారావు కూడ ఆమెకు వెనకలనే కొద్ది దూరంలో వస్తుంటే ముందు రోడ్డునుంచి ఒకలారి ఆమెను ఢీకొంది, అకస్మాత్తుగా రాజారావు, పరిగెత్తుకుంటూ వచ్చి ఆమెను పక్కకు తీసాడు. అంతలో ఆ గండం తప్పిపోయింది. కాని ఇద్దరి హృదయాలలో "ప్రేమా" అనే రెండు అక్షరాలు అప్పుడే స్థాపించ బడ్డాయి.

రాజారావు ఏమండి ఇంత పరధ్యానంగా వుంటే ప్రాణాపాయం కదా, అని ఆమె కన్నులలోకి చూచాడు. అంతే ఆమె అందానికి ముగ్ధుడై అలా చూస్తూనే ఉండిపోయాడు. కలకలలాడే కమ్మనిరూపం నిగనిగలాడే నిగ్గుదేరినా ఆ బుగ్గలు నల్లగా తుమ్మెద రేకులవంటి వేణి, కాటిక దిద్దిన పెద్ద పెద్ద కళ్ళు మిల మిల మెరిసే రత్నాలవంటి పలువరుస బంగారును మరిపింపజేసె మేనిఛాయ. అరుణారుణ వర్ణనగల అధరములు, అతన్ని ముగ్ధున్ని చేశాయి. అకస్మాత్తు ఆపద నుండి కాపాడారు మీకు నా కృతజ్ఞత అంది-సరోజా.

కృతజ్ఞతకేమిగాని మానవునిగా నాకర్తవ్యాన్ని నేను నెరవేర్చాను. ఇకముందైన మోటారు వేటకు గురి కాకుండ నడవండి అన్నాడు రాజారావు.

* * *

కాచిగూడా రైల్వేస్టేషన్‌లో విజయవాడ మెయిల్ వెళ్లటానికి సిధ్ధంగా వున్నది. ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటులో కూర్చున్న రాజారావు కణ్ణు ఎవరినో ఎదురు చూస్తున్నవి. అంతలోనే ఒక కారు వచ్చి గేటు ముందు ఆగింది అందులోనుండి సరోజా దిగి రాజారావు వద్దకు వెళ్లింది.

రాజారావు నేను వెళ్ళివస్తా సరూ అన్నాడు.

మరిచిపోకు రాజా మన ప్రేమబాసలు. మదిలో మీరు యెప్పుడూ మెదలుతూనే వుంటారు అంది సరోజ.

నిజం, నమ్ము సరూ. మన తనువులు దూరమైనా, మనసులు యెప్పటిమాదిరిగానే అతి దగ్గరగానే వుంటాయి. రైలు కదిలింది. వెళ్తా సరూ అని టా...టా చెప్పాడు రాజారావు.

* * *

రైలుకూత వినబడగానే ఉలిక్కిపడి లేచాడు రాజారావు. అది తను దిగవలసిన భావనపూరి స్టేషన్. సూట్‌కేస్ పట్టుకొని క్రిందికిదిగి గార్డుకు టికట్టుయిచ్చి కంపార్ట్‌మెంట్ బైటికి వచ్చాడు. అంతలోకే బాబుగారు అన్న పిలుపు వినిపించింది. ఆ పిలుపువచ్చినవైపు చూచాడు. వారి కారుడ్రైవర్ రామయ్య దగ్గరకువచ్చి సూట్‌కేసు తీసుకొనివెళ్ళి రండి బాబుగారు అంటూ వెనుకడోర్ తెరిచాడు. కారు భావనపూర్ వెళ్ళే రోడ్డుపై పరుగడుతుంది. అది ప్రభాత సమయం. ప్రకృతి ప్రశాంతంగా వుంది. చల్లగాలికి అల్లల్లాడే పచ్చనిపైరు. అప్పుడే ఉదయించిన ఉదయభానుని లేతకిరణాలు చెట్లపైబడి, మంచుబిందువులను మిలమిలా రత్నాలవలె మెరపింపజేస్తున్నవి. చెట్లపై కోకిలలు కుహూ కుహూ యని కమ్మనిగీతాన్ని ఆలాపిస్తున్నవి. చెరువులోని తామర పువ్వులు వికసించినవి. తుమ్మెదలు ఝీంకరావాన్ని జేస్తూ మధురమైన మకరందాన్ని గ్రోలుచున్నవి. పల్లెటూరి ప్రశాంత ప్రకృతిని చూస్తూ పరవశించుచున్నాడు.



*

వోల్టావారి 'పరువు ప్రతిష్ఠ'లో

శ్రీమతి కన్నాంబ,

శ్రీమతి అంజలీదేవి.

*

ఏమంటారు రామారావుగారూ, వచ్చే సోమవారం నాడు ముహూర్తం బాగుంది.

తొందరగానే పెళ్ళి జరిపించాలి అన్నాడు వెంకట రామయ్య.

వెంకటరామయ్య ఉదయపూర్ జమీందారు. అతనికి ఒకగానొక కుమార్తె పేరు రత్న. అమ్మాయి ఇంటర్ మీడియెట్ వరకు చదువుకుంది. అంతకే చదువు మాని పించి ఆమె పెళ్ళిప్రయత్నాలలో వున్నారు. భావనపూర్ జమీందార్, రామరావుగారివద్దకు వచ్చి—

పెండ్లివిషయము ప్రసంగించారు. రామారావుకూడ పెండ్లి నిశ్చయించారు. మంచి ముహూర్తం అనగా వచ్చే సోమవారం పెళ్ళి జరుగవలసింది అని ఒక నిశ్చయానికి వచ్చారు. తుదకు మేము వెళ్ళివస్తాము అన్నారు వెంకట్రామయ్య. సరే పదండి అని వారిని సాగనంపారు.

రామరావు ఆయన సతీమణి సీతాదేవి బయల్దేరారు. అంతలోనే వారి డ్రైవర్ రామయ్య ఎదురయ్యాడు.

ఏరా రామయ్యా, అబ్బాయి రాలేదా? అని అడిగాడు రామరావు. వచ్చారండి, చినబాబుగారు వచ్చి అర్థగంట ఔతుంది అన్నాడు రామయ్య వినయంగా.

రామారావు, సీతాదేవి రాజారావు గదిలోకి వెళ్లారు. ఎప్పుడు వచ్చావురా నాయనా? గుడ్డలన్నీ దుమ్ము కొట్టుకొనివున్నాయి. వేన్నీళ్ళు స్నానంచేద్దువుగాని పద. ఆకలికూడ వేస్తుండవచ్చు అని ప్రేమతో పలుకరించింది తల్లి.

నాన్నా! వారెవరో కొత్తవారు వచ్చారేం? అని తండ్రివైపు దృష్టి కేంద్రీకరించాడు రాజారావు.

క్రొత్తవారేం కారు. కాబోయే నీ అత్తమామలు. చూడు రాజా, నీకు పెళ్ళి నిశ్చయించాము. మంచి సంబంధమే. అతడు మన ఉదయపూర్ జమీందారు వెంకట్రామయ్య. నీకు తెలుసుకదూ అన్నారు రామారావుగారు. చూడుబాబూ! ఇరవై వేల కట్నం యిస్తానన్నారు. ఇక అతనికి ఒకగాని ఒకకుమార్తె. ఆస్తి అంతా ఆయన అమ్మాయిపేరనే వ్రాశారు. ప్రస్తుతానికి ఇరవై వేల కట్నం యిస్తున్నారు. ఇక అమ్మాయివిషయం అడుగకు. లక్షణంగా వుంటుంది. అందాల రాణి. ఇంటర్మీడియెట్ ప్యాసయింది. ఇక వచ్చే సోమవారమే ముహూర్తం నిశ్చయించాము. ఏం, నీకు ఇష్టమే కదూ అని రాజారావువైపు చూచాడు రామారావు.

పెళ్లి విషయము అనేసరికి రాజారావు నవనాడులు కృంగిపోయాయి. నోటమాట రావడంలేదు. కొద్ది సేపటికి తేరుకొని చూడునాన్న నాకు ఇప్పుడిప్పుడే పెళ్ళి చేసుకోవాలనిలేదు. ఐనా మీరు నాకు ఇంత తొందరగా ఎందుకు పెళ్ళి చేస్తున్నారో అర్థం కావడంలేదు. అన్నాడు రాజారావు. అదేంట్రా అలా అంటావు మంచి సంబంధము మళ్లీ కావాలంటే దొరకదు. మాంచికట్నం కూడ యిచ్చుకుంటున్నారు. ఐనా నీవు మాకు ఒకగాని ఒక కొడుకువు. వార్ధక్యం వచ్చింది, ఆట్టే కాలం వుండ

✲

సాధనా వారి

'తోబుట్టువు'లో

జగ్గయ్య — జమున.

✲



లేం. నాముందరనే అన— నేను బ్రతికి వుండగనే ఈ పెళ్లి చూడాలని నాకెంతో ఆశగా వుంది అన్నాడు. ఐనా నీ యిష్ట యిష్టాలతో నాకు అనవసరం, ఇది నేను తలపెట్టిన కార్యం తప్పకా జరుగవలసిందే నామాటకు తిరుగులేదు అన్నాడు రామారావుగారు.

ఆదికాదు నాన్న ...... అని ఏదో చెప్పబోయాడు రాజారావు. కాని మధ్యలోనే రామారావు అందుకొని ఆదికాదు ఇదికాదు పటకాదు. నే వెళ్తున్న అనీ రామారావు వెళ్ళిపోయాడు.

* * *

అనుకున్నట్టుగా సోమవారం వచ్చేసింది.

పెళ్లి జరిగిపోయింది. పెళ్ళి ఐన మూడవ రోజున సరోజావద్దనుండి రాజారావుకు ఒక వుత్తరం వచ్చింది. అతడు గాభారగా విప్పిచదివాడు. అందులో ఇట్లు వుంది.

ప్రియమైన రాజారావుకు!

నీ పెళ్లి జరిగింది అని నేను తెలుసుకొన్నాను. మీతో పెళ్లికి అర్హురాలను కాకపోయినా మీ పెళ్లిపత్రికను పంపించలేక పోయారే? ఇలా జరుగుతుందని నేను స్వప్నములో కూడా అనుకోలేదు.

రాజా!

మన ప్రేమలు ఫలించి మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ భయంకరమైన దుస్వప్నం ఇలా వస్తుందని అనుకోక పోయాను. ఐనా మీరేమి చేయగలరు. రాజా!

విచిత్రమైన విధి విలాసములో ఈదులాడవలసి వచ్చింది. మనమొకటి తలిస్తే దైవమొకటి తలుస్తుంది. ఐనా రాజా మిమ్మల్ని గాఢంగా ప్రేమించాను. మీరూపు నామదిలో చిరస్థాయిగా నిలచిపోయింది. దాన్ని తుడచి వేయ నాతరంకాదు రాజా! నా సర్వస్వాన్ని మీకు మొదలే అర్పించియున్నాను. నా హృదయ సింహాసనాన్ని మీరే ఆక్రమించారు. మిమ్మల్ని తొలగించి దాన్ని ఇతరులు ఆక్రమించుటను నేను సహించలేను రాజా! ఐనా నేను ఎవరికి ఏమి ఇవ్వగలను నా సర్వస్వము మీవద్దనే వుంది రాజా! శాశ్వతానికి నేను ఇలానే ఉండిపోతాను ఈ దీనురాలు ఎప్పుడైన తలుపుకవస్తే దర్శన భాగ్యం కలిగించగలరని ఎల్లప్పటికి నిరీక్షించగలను. ఎప్పుడూ మీరు నామదిలో మెదులుతూనే ఉంటారు.

సెలవు రాజా!

ఇట్లు - 'భగ్నజీవి'

ఉత్తరం చదివాడు రాజా.

గతం అంతా స్మృతికి తెచ్చుకున్నాడు. ఆడదానికి వుండే దీక్ష నాకు లేకపోయిందే అని రెండశ్రుబిందువులు రాల్చాడు రాజా.



*

సుభోదయా వారి

'వారసత్వం' లో

శ్రీమతి అంజలీదేవి,

శ్రీ ఎన్. టి. రామారావు.

*